RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం | తెలుగు దిన పత్రిక

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 271 పేజీలు - 08 వెల - 02/- గురువారం 21 ఆగస్టు 2025

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**




**ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్**

## నామినేషన్

**- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...





## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్20: రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

**హైదరాబాద్ అభివృద్ధికి**

## ఎందరో కృషి

**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**

**అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**

**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**

**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**

**ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**



అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్20: గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

**సాదాబైనామాలపై**

## స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**



అక్షర వేదం/న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్టు 20:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**

**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**

**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**

**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్టు 20: పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

**గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు**

అక్షర వేదం/న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

**దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న**

## సిఎం రేవంత్



**రాహుల్ గాంధీ**

అక్షర వేదం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళుతున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి మిగతా2లో...

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**




అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్టు 20: హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను మిగతా2లో...

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్టు 20:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్ధుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు.హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటిపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతు న్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు.ప్రభు త్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నా లజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ÷ూ, ఊ÷ూఇఒ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**అక్షర వేదం/సూర్యాపేట,ఆగష్టు20:** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

# బోడుప్పల్ 14 డివిజన్‌లో మొక్కల పంపిణీ

**పూలు పండ్ల మొక్కలను అందించిన కమిషనర్ శైలజ**

**మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు20:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 14వ డివిజన్ లో 100 రోజుల కార్యాచరణ అమలులో భాగముగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని కోరారు ఇంటింటికి పూలు,పండ్ల మొక్కలు అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమములో కమీషనర్ ఎ. శైలజా, స్థానిక మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, వార్డ్ ప్రజలు, సిబ్బందిలు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



**అక్షర వేదం/కాళేశ్వరం, ఆగష్టు 20:** అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో అంగన్వాడికి ఉచిత కుర్చీలు అందజేత



**అక్షర వేదం/మహా ముత్తారం,ఆగస్టు 20:** మహాముత్తారం మండలం యామనపల్లి మూడవ అంగన్వాడి సెంటర్ పిల్లలకు సామాజిక సేవ యూత్ సభ్యులు ఉచితంగా కుర్చీలు అందజేశారు. గత పది సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్ అద్దె భవనంలో కొనసాగటం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు బాధను వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో స్పందించి యూత్ సభ్యులు పిల్లలు చక్కగా కూర్చొని చదువుకునేందుకు కుర్చీలు అందజేసినట్లు అంగన్వాడీ టీచర్ జాడి రాజేశ్వరి తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవ యూత్ సభ్యులు రత్నం లక్ష్మణస్వామి, జనగాం రాజారాం, జాడి తరుణ్, రత్నం రఘు, రత్నం సిద్ధార్థ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇస్రోలో జాబ్ సాధించిన యువకుని సన్మానించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి పట్టణం 32వ వార్డ్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ కుమార్ ఇస్రో ఆల్ ఇండియా 51 ర్యాంక్ సాధించి ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ) లో సైంటిస్ట్ గా ఎన్నికైన విషయం మన్యం యాదవ్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ఇంటికి వెళ్లి సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు క్రమశిక్షణతో, నిర్దిష్టమైన లక్ష్యం పెట్టుకొని చదువుకుంటే ఉన్నత స్థాయి అధికారులు అవతారని అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థలో సుధీర్ కుమార్ ఉద్యోగం సాధించి వనపర్తి ప్రతిష్టతను పెంచారని ముందు ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నెం యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందిమర్ల రామ్, భాస్కర్ ,పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# రైతుల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ పోరాటం బీజేపీ - టీఆర్ఎస్ ఒకటే




**అక్షర వేదం/జైపూర్, ఆగష్టు 20:** రైతుల కోసం నిజంగా పోరాడింది కాంగ్రెస్ ఎంపీలేనని, కానీ బీజేపీ–టీఆర్ఎస్ నేతలు మాత్రం రైతుల సమస్యలపై నోరుమెదపలేదని జిల్లా ప్రధాన కార్యదర్శి రికుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫయాజ్ ధ్వజమెత్తారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ“గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలే ఇప్పుడు రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపణలు చేయడం విడ్డురం. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని చెప్పడం అవివేకం” అని మండిపడ్డారు.కాంగ్రెస్ కృషి ఫలితాలు రైతులకే యూరియా కేటాయింపులో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ అని నేతలు గుర్తు చేశారు. “మాటలు కాదు%ౌ% చర్యలు ముఖ్యం. రైతులకు ఎరువులు తెప్పించేది కాంగ్రెస్‌నే. బీజేపీ%–%టీఆర్ఎస్ చేతగానితనం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు” అని రికుల శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.ప్రజా సంక్షేమమే మా ధ్యేయంప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే లక్షల కోట్లు ఖర్చు చేసిందని నేతలు వివరించారు. “ప్రజా సంక్షేమం మా ప్రభుత్వ లక్ష్యం. అది బీజేపీ–టీఆర్ఎస్ నాయకులకు జీర్ణించుకోవడం లేదు. అందుకే వారు నిరాధార ఆరోపణలకు తెగబడుతున్నారు” అని ఎద్దేవా చేశారు.మంత్రి వెంకటస్వామి నేతృత్వంలో అభివృద్ధిచిన్నూరు నియోజకవర్గ కార్మిక శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటేశం, ఆసంపల్లి శ్రీకాంత్, గద్దల అనిల్ కుమార్, సుమన్, షారుక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పనికి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రినీ అన్వేషికి గౌరవ డాక్టరేట్

**● అందజేసిన ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్,**

**ఓయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఎం.కుమార్**



**హైదరాబాద్, ఆగస్ట్ 20 (అక్షర వేదం) :** తెలంగాణ అభివృద్ధిలో సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్ పాత్ర, ఒక అన్వేషణాత్మక అధ్యయనాన్ని ప్రొఫెసర్ కె.నరేందర్ పర్యవేక్షణలో డాక్టరేట్ థీసిస్ పూర్తిచేసిన ఎస్ఐ రినీ అన్వేషి ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) 84 వ స్నాతకోత్సవం సందర్బంగా ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తన పరిశోధనా కృషికి గాను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఓయూ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ తదితర విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా ప్రతిభను, పరిశోధనా విజయాలను ఘనంగా ఆవిష్కరించిచిన ఈ వేడుకలకు తెలంగాణ గవర్నర్, ఉస్మానియా యూనివర్శిటీ చాన్స్‌లర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల పండితులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం సంప్రదాయాన్ని ప్రతిబింబించింది. సస్టెయినబిలిటీ, సమగ్ర వృద్ధి రంగాల్లో విద్యావంతులు మరింతగా కృషి చేయాలని అతిథులు సూచించారు.



# యువకులు స్వశక్తితో ఎదగాలి






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి:ఆగస్టు 20:** యువకులు ఉన్నత విద్యను చదువుకోవడంతోపాటు స్వశక్తితో పైకి రావాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇంటీరియల్ డెకొరేటర్ వాణిజ్య సంస్థను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం వేచి చూడకుండా తనకు వచ్చిన విద్యను ఉపాధిగా మలుచుకొని తాను పైకి రావడంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషం అన్నారు. ములుగు ప్రాంతంలో పుట్టి పెరిగిన తరుణ్ అనే యువకుడు హైదరాబాద్ నగరానికి వచ్చి తనకు తెలిసిన విద్యలో ఇంటీరియల్ డెకరేషన్ వాణిజ్య సంస్థ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. తను స్థాపించిన వ్యాపారంలో ఉన్నత శిఖరాలు ఎదగాలని, అందుబాటు ధరల్లో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోడూరి రమేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 20:** మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. ఆధ్వర్యం వహించారు.కేక్ కట్ చేసి పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంలో మాట్లాడిన నేతలు రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునిక సాంకేతిక యుగానికి పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలు అర్పించారు. ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిది అని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ కలలుగన్న అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం, పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటేశం, ఆసంపల్లి శ్రీకాంత్, గద్దల అనిల్ కుమార్, సుమన్, షారుక్, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలి**

**జయంతి వేడుకలో తోటకూర వజ్రేష్ యాదవ్**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు 20:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధానంగా పనిచేసి దేశాన్ని సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉంచిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. ఆయన స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ముందుకు సాగి పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విశ్వం గుప్త,మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం



**అక్షర వేదం/వనపర్తి:** బుధవారం ఉదయం వాకింగ్ తర్వాత తిరుమల హిల్స్ ఆఫీసులో సతీష్ యాదవ్ కు ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు తిరుమల మహేష్ వారి అనూచరులు కే.బి నరసింహ, పోలికెపాడు శంకర్, మురళి తదితరులు. చిన్నప్పటి నుండి పాతకోటలో నివసించిన అనుబంధంతో మా తమ్ముడి క్లాస్మేట్ అయిన మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగిందని రాబోవు కాలంలో వనపర్తికి మరింత సేవ చేయాలని సతీష్ యాదవ్ కు సలహా ఇస్తూ ఇలాంటి అవార్డులో పదవులు ఎన్నో పొందాలని మహేష్ అభినందించారు.

## బహుజనులకు రాజ్యాధికారం కోసం మొఘలాయిలనే ఎదిరించిన

# సర్వాయి పాపన్న గౌడ్

**• సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించిన జి.నరేష్ గౌడ్, కొత్త నవీన్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, ఆగస్ట్ 20 (అక్షర వేదం) : వృత్తి నైపుణ్యాలను, శాస్త్రీయ విజ్ఞానం, నిర్వహణ నేర్పును కలిగిఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని ఏకంగా మొఘలాయిలనే ఎదిరించి నిలిచిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌండ్లమఠం సురాభాండేశ్వర దేవాలయ ధర్మకర్తల మండలి, పూలెకోన గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గౌడిశాల నరేష్ గౌడ్, ప్రధానకార్యదర్శి కొత్త నవీన్ కుమార్ గౌడ్ లు అభివర్ణించారు. సోమవారం పురానాపూల్ లోని గౌండ్ల మఠం వద్ద సర్దార్ సర్వాయి



పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్, నవీన్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ 1650వ సంవత్సరంలో వరంగల్ లోని తాటికొండ గ్రామంలో సాధారణ గౌడ కుటుంబంలో జన్మించి సమసమాజ స్థాపనకు తన ప్రాణాలనే ఫణంగా పెట్టిన సర్వాయి పాపన్న గౌడ్ జీవితం గౌడ కులస్థులకే కాకుండా బహుజనులందరికీ ఆదర్శప్రాయం అన్నారు. గోల్కొండ కోటపై మొఘలాయిల పెత్తనాన్ని ధిక్కరించి ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించి గోల్కొండ కోటపై విజయపతాకాన్ని ఎగురవేయడమే లక్ష్యంగా తుదివరకూ పోరాడిన తొలి తెలుగు బహుజన చక్రవర్తి చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఉందని వివరించారు. భువనగిరి కోటతో సహా అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకుని గోల్కొండ బహదూర్ షా మెప్పుపొంది, ప్రభువు హెూదాను చేజిక్కించుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీ సమకాలీకుడు కావడం తెలుగువారందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ముఖ్య సలహాదారులు నిర్మల నీలకంఠం గౌడ్, బుర్రా భాస్కర్ గౌడ్, గోద వెంకటేశ్ గౌడ్, యగ్నేశ్వర్ గౌడ్, కోశాధికారి మనుజేందర్ గౌడ్, పి.అశోక్ మామార్ గౌడ్, శివకుమార్ గౌడ్, నాగేందర్ గౌడ్, వీరేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల కొరకు వినతి పత్రం




అక్షర వేదం/మహా ముత్తారం, ఆగస్టు 20: మహాముత్తారం మండల కేంద్రంలోని రెండవ వార్డు, మూడోవ వార్డు పరిధిలో వీధి దీపాలు రావటం లేదని స్థానిక యూత్ సభ్యులు మహాముత్తారం విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాధారపు వాడకు సంబంధించి డీటీఆర్ ఉందని వీధిదీపాల యొక్క కనెక్షన్ కూడా అదేనని వెంటనే డిటిఆర్ కి కనెక్షన్ ఇచ్చి కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు వినతి పత్రంలో కోరారు. ప్రతి కరెంటు పోల్ దగ్గర వైర్లు డ్యామేజ్ అయ్యాయని వైరింగ్ కూడా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధారావు క్రాంతి, తొగరి మహారాజ్, బోడ సాగర్, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ:డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**• భారతదేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ**

అక్షర వేదం/వనపర్తి :వనపర్తి పట్టణ ప్రధాన కోడలిలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ వారి జయంతి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. రాజీవ్ గాంధీ విగ్రహానికి గజమాలవేసి నివాళు లర్పిచారు.చిన్నారెడ్డి మాట్లాడుతూప్రధానమంత్రి రాజీవ్ గాంధీ (1984-1989) భారతదేశానికి ఆధునికీకరణ దిశగా మార్గనిర్దేశం చేసిన నాయకుడు అని, ఆయన పాలన కాలంలో ప్రవేశపెట్టిన కొన్ని ముఖ్యమైన సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలానికి కృషి చేశాయి అని అన్నారు .రాజీవ్ గాంధీ హయాంలోగ్రామ పంచాయతీలకు అన్ని హక్కులు కల్పిస్తూ పల్లెలు, తాండాలు, అభివృద్ధి జరిగే విధంగా కృషి చేశారు అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పనుల ద్వారా ఆదాయాన్ని పెంచి పేదరికం రూపుమాపే కార్యక్రమాలు రాజీవ్ గాంధీ హయాంలో మొదలయ్యాయి అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు నవోదయ విద్యాలయాలు ప్రారంభించారు, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ పాఠశాలలు ఉన్నత విద్యారంగానికి మార్గదర్శకంగా ఉన్నాయిదేశంలోని ప్రముఖ ప్రభుత్వ విభాగాల్లో కంప్యూటర్‌ల వినియోగాన్నిలి ప్రారంభించిన తొలినాయకుడు రాజీవ్ గాంధీ అని, దాని ఫలితంగా టెలికాం, బ్యాంకింగ్,



విద్యారంగాలలో ఆధునికీకరణ మొదలైంది అని అన్నారు.73 వ రాజ్యాంగ సవరణకు బీజంవేసినది రాజీవ్ గాంధీ కాలంలోనే అని,పల్లె పాలనలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం పెరగాలనే దృష్టితో పనిచేశారు అని అన్నారు.మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, బాలల పోషణ కోసం కేంద్ర సహాయ పథకాలు రాజీవ్ గాంధీ గారి కృషితో మొదలయ్యాయి అని అన్నారు.గ్రామీణ టెలిఫోన్ నెట్‌వర్క్, టెలివిజన్ ప్రసారాలను విస్తరించి సమాచార విప్లవానికి రాజీవ్ గాంధీ బీజం వేశారు అని అన్నారు.రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన పథకాలు ఉపాధి, విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో దేశానికి మెల్లగా ఆధునిక రూపు ఇచ్చాయి. ఆయనను "ఇండియాలో టెక్నాలజీ విప్లవానికి పితామహుడు అని అన్నారు.దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలనీ రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు ఆయన ఆశయాలను పునికి పుచ్చుకోని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు



ముందున్న కర్తవ్యం అని అన్నారు.వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమర్ మియా, వనపర్తి జిల్లా ప్లీడర్ కిరణ్ కుమార్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు,వనపర్తి మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలు లేక ఇండ్లలోకి వర్షం నీళ్లు



అక్షర వేదం/మహాముత్తారం, ఆగస్టు20: మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో భారీ వర్షాలకు ఇండ్లలోకి వరద చేరుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేక రోడ్డుమీద పారే వరదంత ఇండ్ల లోపలికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువల నిర్మాణం చేసేలోగా ప్రభుత్వ అధికారులు వరద నీరు ఇండ్ల లోకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ కృషి



అక్షర వేదం/జైపూర్, ఆగస్టు 20: సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ ముందుండి కృషి చేస్తోందని, దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా జైపూర్ పవర్ ప్లాంట్ వద్ద ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ/హాస్పిటల్ ఆమోదం లభించిందని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్ లు తెలిపారు.ఈ రోజు ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్న కేశవుల చిరంజీవి భూమి కేటాయింపుపై మెమోరాండం అందజేసిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, బిఎంఎస్ చేసిన విజ్ఞప్తిపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, త్వరితగతిన భూమి కేటాయింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు.అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ,ఈ విజయానికి కారణం బిఎంఎస్ బోర్డు సభ్యుల కృషి. భవిష్యత్‌లో కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరింత బలమైన పోరాటం కొనసాగిస్తాం" అని నొక్కిచెప్పారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వారి జయంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

అక్షర వేదం/వనపర్తి: ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీ యమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి లోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో జరిగిన కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది వారు



చేసిన సేవలను స్మరించుకుంటూ వారు మన మధ్యలో లేకపోయినా వారు చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కొనసాగిస్తుందన్నారు 40 సంవత్సరాల వయసులో భారత దేశ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి అయ్యాడు 1991లో ఎన్నికల ప్రచారంలో ఉండగా రాజీవ్ హత్యకు గురయ్యారు ఆయన మరణాంతరం రాజీవ్ గాంధీ గారికి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రధానం చేసింది.రాజీవ్ గాంధీజీ నాయకత్వం వహించిన రోజుల్లోనే భారతదేశం సాంకేతిక విప్లవం దిశగా అడుగులు వేసిందని,నేటి యువత ఆధారపడుతున్న ఐటీ రంగానికి బలమైన పునాదులు ఆయన వేసినవే. "21వ శతాబ్దం భారతదేశ శతాబ్దం అవుతుందని" ఆయన దూరదృష్టి, నేటి అభివృద్ధి చెందుతున్న డిజిటల్ భారత్ రూపకల్పనలో ప్రతిధ్వనిస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన ప్రారంభించిన పంచాయతీ రాజ్ వ్యవస్థ దేశ ప్రజాస్వామ్యాన్ని పునాది స్థాయికి తీసుకెళ్లిందని.ప్రతి పౌరుడికి నిర్ణయాధికారం చేరేలా చేసిన ఆయన సంస్కరణలు భారత రాజకీయాల్లో ఒక విప్లవం,యువతపై నమ్మకముంచి వారికి రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా ఆయన ఒక కొత్త దిశ చూపారు. అలాగే మహిళా సాధికారతకు ఆయన అమలు చేసిన విధానాలు నేటికీ మనకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.రాజీవ్ గాంధీజీ కలలుగన్న అభివృద్ధి భారత్, సమానత్వ సమాజం, యువతతో నడిచే ప్రగతి పథం కోసం మేము కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని. ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ, ఆయన ఆలోచనలు మాకు శక్తి,ఇలాంటి మహానేతను స్మరించుకోవడం ప్రతి భారతీయుని గౌరవకరమైన కర్తవ్యం సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అన్ని వార్డుల అధ్యక్షులు సేవాదళ్ ఐ ఎన్ టి యు సి వర్క్స్ బోర్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరెంటుతో ఆటలొద్దు గజిబిజిగా ఉన్న కేబుల్స్ సరి చేసుకోండి

అక్షర వేదం/మహా ముత్తారం,ఆగస్టు 20: మహాముత్తారం మండలంలో కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లు గజిబిజిగా ఉన్న కేబుల్స్ ను సరిచేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు. కరెంటు షాక్ తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మండల పరిధిలో ఎవరు కూడా సరిచేసుకోవటం లేదన్నారు. ఇటీవల హైదరాబాద్ శోభయాత్రలో కేబుల్ వైర్లో కరెంట్ పాస్ అయి షార్ట్ సర్క్యూట్ తో ఐదుగురు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. కావున ముందు జరగబోయే వినాయక చవితి, దేవి నవరాత్రుల పండగలను దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని కేబుల్స్ సరి చేసుకోవాలని అన్నారు. లేని యెడల గజిబిజిగా ఉన్న కేబుల్స్ అన్ని కట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

### గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సందర్భముగా

## పీస్ కమిటీ సమావేశం

అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 20: ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి నిబంధనలు పాటించాలి. విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం.ఆన్లైన్ లింక్ https://policeportal.tspolice. gov.in/index.htmఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ జైపూర్ ఏసీపీ ఆధ్వర్యంలో , శ్రీరాంపూర్, భీమారం, జైపూర్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకు నేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో ని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వాహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు




అందుబాటులో అప్రమత్తంగా ఉం టుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని జైపూర్ ఏసీపీ తెలిపారు. జైపూర్ ఏసీపీ , శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ , జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, జైపూర్ ఏం ఆర్ ఓ వనజా రెడ్డి, జైపూర్ ఎంపీడీఓ సత్యనారాయణ, భీమారం ఎస్ ఐ శ్వేత , శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, పోలీసు సిబ్బంది, జైపూర్ , శ్రీరాంపూర్ , భీమారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు , వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు


అక్షర వేదం/యాదాద్రి భువనగిరి ఆగస్టు 20:యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం బుధవారం రోజున ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

# ఫెర్టిలైజర్స్ దుకాణాల తనిఖీ



**అక్షర వేదం/మహదేవపూర్, ఆగష్టు 20:** మహాదేవపూర్‌లోని పి.ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టా దారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటలకు ఒకే సారి యూరియా వేయకుండా విడతల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యాన్మయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై పకడ్బందీ ప్రణాళిక




**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 20:** యూరియా సరఫరాపై రైతు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం యూరియా సరఫరాపై క్యాంపు కార్యాలయం నుండివ్యవసాయ, సహకార, సహకార సంఘాల సీఈఓలు, మార్క్ ఫెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటలకు అవసరమైన యూరియా రైతులకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసుల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగినట్లు తెలిపారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొనుగోలుకు ఇతర యూరియా తీసుకోవాలని లింకు పెట్టొద్దని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఎరువుల స్టాక్ వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అవసరాన్ని బట్టి నిల్వలున్న చోట నుండి తీసుకుని కొరత రాకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను అధికారులు, టాస్క్ టీములు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయిలో స్టాకు ఎంత ఉందో క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండలాల వారిగా పంటల సాగు ఎంత అయ్యింది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి అంశాలను ముందస్తుగా అంచనా వేసుకుని కొరత రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని తనిఖీ చేయాలని, మన జిల్లా నుండి బయటికి ఎరువులు వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత రెండు నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో అవకాశం ఉన్న ప్రత్యామ్నాయంగా నానో యూరియా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి వాలియానాయక్, మార్క్ ఫెడ్ డిఎం, సహకార సంఘాల సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్స్‌లలో అశుభ్రత, అన్నంలో పురుగులు, బొద్దింకలు

- ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం
- హెూటల్స్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకొని సీజ్ చేయాలి...




**అక్షర వేదం/మంచిర్యాల ఆగష్టు 20:** మంచిర్యాల జిల్లాలో ఉన్న హెూటల్స్ లలో కనీస శుభ్రత కల్పించకుండా కల్తీ నూనెలు వాడుతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా ఆహారాన్ని తయారు చేస్తూ కస్టమర్ల వచ్చి హెూటల్స్ లలో తింటున్న క్రమంలో ఏవైనా పురుగులు, బొద్దింకలు వచ్చినా కూడా నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తున్నా యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు ఎందుకు చర్యలు చేపట్టడం లేదు.ఫుడ్ సేఫ్టీ అధికారులు మంచిర్యాల జిల్లాలో ఉన్న అన్ని హెూటల్స్ ని తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సీజ్ చేయాలని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# టీబీఎస్ఎస్ఎస్ యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా విష్ణుదాస్ వంశీధర్ రావు

- నియమించిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము

**హైదరాబాద్, ఆగస్ట్ 20 (అక్షర వేదం) :** తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య(టీబీఎస్ఎస్ఎస్) రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా విష్ణుదాస్ వంశీధర్ రావు నియమితులయ్యారు. రాష్ట్రంలో, జిల్లాలో బ్రాహ్మణ సంఘంలో, సామాజిక కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన వంశీధరావుని నియమిస్తూ తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము, రాష్ట్ర చైర్మన్ జగన్ మోహన్ శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము, రాష్ట్ర చైర్మన్ జగన్మోహన్ శర్మ, యువజన రాష్ట్ర అధ్యక్షులు దండిబోట్ల రామాంజన్ కుమార్ శర్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రంలో ఎక్కడ ఏ కార్యక్రమం నిర్వహించిన తన వంతు కృషి చేస్తూ విజయవంతం చేయడంలో తనకు అప్పచెప్పిన బాధ్యతను ముందుండి నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారం నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉదయ మర్రి కృష్ణమూర్తి, బ్రాహ్మణ పెద్దలు దర్శనం మాసపత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ, అర్చక జేఏసీ అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ, ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్,



కోశాధికారి విజయ సారధి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండాపంతుల గోపీనాథ్ శర్మ, టీబీఎస్ఎస్ఎస్ ప్రణాళిక కమిటీ చైర్మన్ నమిలికొండ కిరణ్, యువజన అధ్యక్షులు దండిబొట్ల రామాంజన్ కుమార్ శర్మ, నాయకులు జగార్లపూడి శ్రీనివాస్ శర్మ, దేవులపల్లి హరిహరన్, మోత్కూరి ఉదయ్ పాల్గొన్నారు.

# బీసీ నాయకుల కంటే అగ్ర వర్ణాలే మేలు

- బీసీలలో ఉన్న మైనారిటీ కులాలను బీసీ నేతలు లెక్క చేయడం లేదు
- ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా సమిష్టిగా కలిసి ఉండడంలేదు
- తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్



**హైదరాబాద్, ఆగస్ట్ 20 (అక్షర వేదం) :** ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా కలిసి ఉండడం, సమిష్టి గా కలిసి ఆలోచించ లేక పోవడమే బీసీల ప్రాథమిక బలహీనతని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బీసీలు కులాల వారీగా విడిపోయి కుల పరిమితుల్లోనే వ్యవహరిస్తున్న కారణం గానే, బీసీ కులాలు, ఒక బలమైన సామాజిక వర్గంగా వారిని వారు మలచు కోలేక పోతున్నారని, బీసీలు దీన్ని అధిగమించాలన్నారు. ఇదొక ప్రాథమిక అవసరం అని, అధిక సంఖ్యలో ఉన్న బిసి కులాల నాయకులు గౌడ, పద్మశాలి, యాదవ, మున్నూరు కాపు, ముదిరాజ్ వంటి కుల సంఘాలకు చెందిన బిసి సంఘాల నాయకులు అగ్ర వర్ణాల మాదిరిగానే బీసీలలో ఉన్న మైనారిటీ కులాలను లెక్క చేయడం లేదన్నారు. అగ్ర వర్ణాలను బూచిగా చూపిస్తూ ఏమైనా ప్రయోజనాలు అందే సమయంలో మేదరి మహేంద్ర వంటి చిన్న చిన్న కులాలను పక్కకు తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సోదర కులాలను కలుపుకు పోవాలనే సోయి కూడా ఉండకపోవడం బాధాకరం అన్నారు. లెక్కలు చెప్పే విషయంలో మందిని చూపేటపుడు అన్ని కులాల సంఖ్యను వాడుకొని ఏమైనా ప్రయోజనాలు అందే సమయంలో అత్యంత వెనక బడిన కులాలను మోసం చేస్తున్నారని అన్నారు. అందుకే ఎంబిసిలు, బిసి సంఘాల నాయకులను నమ్మడం లేదని, ఈ స్థితి మారాలన్నారు. పెద్దన్నల మాదిరి పాత్ర పోషించి అంత్యంత వెనకబడిన కులాల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం బిసి సంఘాల నాయకులు చొరవ చూపాలన్నారు. ఈ విషయంలో బీసీ నాయకులు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, మేక పోతుల నరేందర్ గౌడ్ తదితరులు అందరూ అదే పద్ధతిలో ఉంటున్నారని అన్నారు. ఇటీవల 42 శాతం రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రిని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ ను కలిసినపుడు అత్యంత వెనకబడిన కుల సంఘాల అధ్యక్షులకు ఆహ్వానమే లేదన్నారు. ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎక్కడ ఉన్నది ఐక్యమత్యం? మాటలకే పరిమితం అని, వీళ్ళను చూస్తే అగ్ర వర్ణాలే మేలు అనిపిస్తుందన్నారు.

## మంచిర్యాల జిల్లాలో

# బీసీ రాజ్యాధికార సభ







- బీసీ రాజ్యాధికార పార్టీ నాయకుడు ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న


**అక్షర వేదం/మంచిర్యాల ఆగష్టు 20:** మంచిర్యాలలో ఈరోజు జరిగిన బీసీ రాజ్యాధికార సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన చేసినారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇవి రెడ్డి వెలమ పార్టీలని బీసీలకు ఇవి ఎన్నడు న్యాయం చేయాలని అందుకోసమో త్వరలో బీసీల నాయకత్వం లో బీసీల పార్టీ ఏర్పాటు చేయబోతున్నామని మంచిర్యాలలో వందల మంది బీసీల సమక్షంలో ప్రకటన చేసినారు. బీసీల హక్కుల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని, ఇప్పటికైనా మెజార్టీ బీసీ ప్రజలు ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకొని పోయి రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారిని స్థాపిస్తామని శపథం చేసినారు. అదేవిధంగా మంచిర్యాలలో గుప్పెడు మంది లేని రెడ్డి వెలమలు ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని. ఇక మీదట వాళ్ళ రాజకీయాలను కొనసాగించబోమని రానున్న రోజుల్లో మంచిరాల నియోజకవర్గంలో బీసీ బిడ్డను గెలిపించుకుంటామని, అన్నారు. ఈ సభకు ఆటంకాన్ని కొనసాగించన కూడా వందలాది మంది బీసీలు రావడం సంతోషిదాయకమని రానున్న రోజులన్నీ బీసీల రోజులని అందుకోసం బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి గ్రామ గ్రామాన బీసీల జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బీసీ బిడ్డ రానున్న ఎన్నికలలో బీసీలకే ఓట్లు వేద్దామని పిలుపునిచ్చాడు. ఈ రాష్ట్రంలో 42 శాతం స్థానిక ఎన్నికలలో సీట్లు ఇస్తామని అన్ని రాజకీయ పార్టీలు చెప్పడం విడ్డూరంగా ఉంది కాంగ్రెస్ పార్టీ కుల జనగణలలో అగ్రకులాలు 15% ఉన్నాయని చెప్పడం జరిగింది. దాని ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికలలో 15% మీ టికెట్లు మీరు తీసుకొని పక్కకు జరగాలని డిమాండ్ చేశాడు. అదే విధంగా అగ్రవర్ణాల్లో పేదల పేరిట 10 శాతం ఉద్యోగ ఉపాధి రంగాలలో అగ్ర కులాలు దోపిడీ చేస్తున్న బీసీ రాజ్యాధికారంలో తొలగిస్తామని. అగ్రకులాలో ఉన్న నాలుగు శాతం పేదలకి తాళ్లపల్లి ఎస్ కేటాయిస్తామని. అదేవిధంగా మహిళా రిజర్వేషన్లలో మా బీసీల వాటాను కూడా తేల్చాలని లేకుంటే ఈ పార్టీలకు మహిళలతో నీ బుద్ధి చెప్పిస్తామని , రానున్న బీసీ రాజ్యంలో మన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు అందరికీ న్యాయం చేస్తావని అన్నారు ఈ సభలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధ గాని హరిశంకర్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ వట్టే జానయ యాదవ్, శంకర్ గౌడ్, నరసయ్య యాదవ్ బీసీ పొలిటికల్ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి మహేష్ వర్మ,, మంచిర్యాల జిల్లా బీసీ జెసి అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, జేఏసీ నాయకులు, బీసీ నాయకులు మంచిర్యాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, యాదబోయిన రాజన్న యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బద్రి బుచ్చన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలకని సుదర్శన్, బీసీ సీనియర్ నాయకులు రాజేశం గౌడ్, కర్నే శ్రీధర్ వెంకటేష్, మధు, బీసీ యువజన నాయకులు ఎండి లతీఫ్, కలువల శ్రీను, బాబు యాదవ్, తీన్మార్ మల్లన్న టీం నాయకులు దీపక్, తాళ్ల పెల్లి రమేష్, శీలం శ్రీనివాస్, జన సముద్రం రిపోర్టర్ మధు తదితరులు పాల్గొన్నారు

# మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే



**అక్షర వేదం/మంథని,ఆగస్టు20:** సుందిళ్ల బ్యారేజ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణలపై మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సిరిపురం బ్యారేజ్ వద్ద మంగళవారం రోజున ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ బ్యారేజీ నుండి నీళ్లను వృధాగా కిందికి పోతున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. సరిపోయినంత భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండు కుండలా ఉండడం వల్ల వరద నీటిని అధికారులు కిందికి వదులుతుంటే ఈ మాత్రం చిన్న విషయం కూడా తెలియక పుట్ట మధు ఇష్టమైన రీతిలో మాట్లాడడం చూస్తే ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్ట మధు అని వారు అన్నారు.చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు కాబోతుందని తెలిపారు.ఈ ప్రాంత రైతులు బ్యారేజీల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన బిఆర్ఎస్ నాయకత్వం చేయలేదు అన్నారు.గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించారని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వారన్నారు. ఈ ప్రాంత విద్యార్థిని,విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్,ఐటిఐ,ఇంటర్,డిగ్రీ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో శ్రీధర్ బాబు ముందు కెళు తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్,తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శికి ఘన సన్మానం



**అక్షర వేదం/మంథని,ఆగస్టు 20:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి గా నియమితులైన మంథని కి చెందిన ఆకుల కిరణ్ ను బుధవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగ సన్మానించారు.మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్,కమాన్ పూర్ మండల అధ్యక్షుడు అన్వర్,మాజీ సర్పంచ్ లు దోరగొల్ల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల ప్రవీణ్, కాసిపేట బాపు,కొండ మహేందర్,చంద్రు విజయ్,పోగుల సాగర్‌లు పాల్గొన్నారు..

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**అక్షర వేదం/మంథని,ఆగస్టు 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం రోజున పోస్ట్ కార్డులు పంపించారు.అలాగే మందకృష్ణ మాదిగను కలిసి మెమోరండం సమర్పించారు.జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్టు కార్డుల ఉద్యమాన్ని మంథనిలో ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల స్థలం,ఝూర?ండ్లో అమలు చేసిన విధంగా పింఛన్, గుర్తింపు కార్డులు,ఉచిత బస్సు,రైలు ప్రయాణం హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులం తా ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి లలిత రాగూర్, చందుపట్ల ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ గంగతెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గంగతెప్పోత్సవం...

● గంగతెప్పోత్సవం అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు అధ్వర్యంలో వైభవంగా జరిగిన గంగతెప్పోత్సవ వేడుకలు




**అక్షర వేదం/హైదరాబాద్:** ప్రధాన కార్యదర్శి, పూస నరసింహ్మా బెస్త, కార్యనిర్వహక అధ్యక్షులు మంగిళిపెళ్ళి రాజు సారధ్యంలో గంగమ్మ శోభాయాత్ర ఖైరతాబాద్ ఏడు గుళ్ళ నుంచి ఊరేగింపుగా బయలు దేరి హుస్సేన్ సాగర్ చెరువులోని గంగమ్మ గుడికి చేరింది.గంగపుత్రులందరు గంగమ్మ తల్లి ఉగ్రరూపం ఉపసవరించుకొని శాంతించుమని గంగామాతను ప్రార్థించారు. పూజించారు.దేశం రాష్ట్రాలు సుభిక్షంగా పాడిపంటలతో పచ్చగా ఉండటానికి, చేపలు వృత్తి ఉపాధి సమృద్ధిగా లభించడానికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గంగపుత్రులు గంగతెప్పోత్సవ వేడుకలు ఘణంగ జరుపుతారు.గంగతెప్పోత్సవ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొన్న గంగపుత్ర యువకులు, మహిళలు. తెలంగాణ రాష్ట్రసంఘ అధ్యక్షులు,నగరాల గంగపుత్ర సంఘాల అధ్యక్షులు, నాయకులు, మహిళా సంఘాల మహిళలు,భారిసంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్య అతిథిలుగా రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , పిసిసి అధ్యక్షులు బి.మహేశ్వర్ కుమార్ గౌడ్ ,మాజి గవర్నర్ బండారు దత్తాత్రేయ , మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , ఎంఎల్ఏలు, ముఠా గోపాల్ ,దానం నాగేందర్ , మాజి ఎంపీ హనుమంత్ రావు, అంజన్ కుమార్ యాదవ్ యువ నాయకులు ముఠా జై సింహ చేవేళ్ళ మహేందర్ పాల్గొన్నారు.మల్కు మహేందర్ బాబు బెస్త సభలో మాట్లాడుతూ గంగమ్మ తల్లి గుడి అభివృద్ధికై విజ్ఞప్తి చేశారు.పూస నర్సింహా బెస్త మాట్లాడుతూ అన్ని కులాల వృత్తిదారులకు రక్షణ కవచం ప్రభుత్వం కల్పించింది.ఒక్క చేపలు పట్టే వృత్తి దారులకు గంగపుత్రులకు రక్షణ కవచం కల్పించలేదు.ఇతర కులాల వారు చేపలు పడుతు వృత్తి మాదే అంటున్న ముదిరాజ్ కులస్తులు. నిజమైన చేపలు పట్టే వృత్తి బెస్త గూండ్ల గంగపుత్రులదే అని పదే పదే ముఖ్యమంత్రులు చెబుతున్నారు.కాని రక్షణ కవచం చట్టం చేయడం లేదు.అందువలన బెస్త గూండ్ల గంగపుత్ర జాతికి అపార మైన నష్టం వాటిల్లింది.పెద్దలు వేదికపైన మంత్రివర్యులు మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పిసిసి అధ్యక్షులు , మత్స్యశాఖ చైర్మన్,తప్పకుండా బెస్త గూండ్ల జాతి మత్స్యకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.త్వరలో ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేస్తామని సానుకూలంగా స్పందించినారు.

## గోదావరి నది వరదల్లో మునిగిన పంట పొలాలు





**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు20:** మంచిర్యాల జిల్లా లోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివారం, గ్రామాల మీదుగా ప్రవహిస్తున్న గోదావరి నది లోకి కడం ప్రాజెక్టు గేట్లు ఎత్తడం వలన భారీగా వరద వచ్చి ఎల్లంపల్లి ప్రాజెక్టు మీదుగా సుందిళ్ల బ్యారేజ్ కింద ఉన్న జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివారం, గ్రామాల మీదుగా ప్రవహిస్తున్న గోదావరి నది వలన పంట పొలాల్లోకి వరద వచ్చి చేరడం వలన వరి పంట, పత్తి చేనులు నీటిలో మునిగినందున రైతులకి నష్ట పోయినారు. జిల్లా, మండలం అధికారులు వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము.

# టిబిజికెఎస్‌కు రాజీనామా చేసిన వెంకటేష్

● గౌరవ అధ్యక్షురాలు కవిత పదవి మార్పుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఎల్ వెంకటేష్



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 20:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కు గత పది సంవత్సరాలుగా కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నారని, జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించకుండానే గౌరవ అధ్యక్షురాలిగా మార్పు చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర కోశాధికారిగా ఉన్న లావుడ్యా వెంకటేష్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖనిలో వెంకటేష్ మాట్లాడుతూ.. టీబీజీకేఎస్‌కు కవిత గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నారు గనుకనే కెసిఆర్ తో మాట్లాడి ఒప్పించి సుప్రీంకోర్టులో కొట్టేసిన వారసత్వ ఉద్యోగాలని కారుణ్య నియామకాల పేరిట ఉద్యోగాలను ఇప్పించారన్నారు. 19,463 నూతన ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కవిత కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఇంక్రిమెంట్ గృహ రుణం పది లక్షల పై వడ్డీ చెల్లింపు,ఉచిత కరెంటు, ఉచిత ఏసి సౌకర్యం, పది రెట్లు మ్యాచింగ్ గ్రాంట్, ఉన్నత విద్యలో ఫీజు రియంబర్స్మెంట్, అంబేద్కర్ జయంతి సెలవు,సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ ఆప్షనల్ సెలవులను కవిత ద్వారానే సాధించగలిగామని అన్నారు.కార్మికుల తల్లిదండ్రులకి ఉచిత కార్పొరేట్ వైద్యం, ఎంఎంసి 25 లక్షలకు పెంచి ఏక మొత్తంలో చెల్లింపు,క్యాడర్ స్కీం అమలుఇలా చెప్పుకుంటూ ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వానికి కార్మికుల మధ్య వారిదిగా కేసీఆర్ తో మాట్లాడి ఒప్పించి ధైర్యం గల వీర వనితగా నిలిచిందన్నారు. గౌరవ అధ్యక్షురాలుగా పనిచేసిన కవిత కి మీరు ఇచ్చిన బహుమ తి ఇదా అని ప్రశ్నించారు. త్వరలోనే కవిత ఆధ్వర్యంలో హెచ్ఎంఎస్ జాగృతి ఇతర సంఘాలతో కలిసి సింగరేణి బాయి బాట ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి రాజీనామా చేసిన వారిలో తనతో పాటు భువనచంద్ర రాకేష్ , అనిల్, హరీష్, మనోజ్, హరి, రవి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు, గణేష్, హఫీజ్ , నవీన్ రెడ్డి, పృథ్వి, నిశాంత్ సాయి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుక




**అక్షర వేదం/మంథని,ఆగస్టు 20:** ఆధునిక భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రదాత భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సూచన మేరకు బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్,అజీమ్ ఖాన్,ఎరుకల ప్రవీణ్,మంథని సత్యం,గోటికార్ కిషన్ జి మాట్లాడుతూరాజీవ్ గాంధీ చిన్న వయసులో ప్రధానమంత్రి పదవి చేపట్టి భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రస్థానంలో నిలపడం జరిగిందని ఫోన్లు,టీవీలు,ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతున్నామంటే ఆయన చేసిన సంస్కరణల వల్లే అని యుద్ధ విమానాలు రాకెట్లు అనేక ప్రయోగాలు చేస్తున్నామంటే రాజీవ్ గాంధీ ముందు చూపు వలనే అని ఈ సందర్భంగా తెలిపారు.గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం జరిగిందన్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్ల కోసం పాటుపడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సీఎం సహాయనిధి 60 వేలకు మించి రావడం లేదు...

● ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ● ఆసుపత్రి ఖర్చుల్లో 50% వరకైనా ఇవ్వాలి..

● బీద ప్రజలకు అండగా నిలబడాలి ● మీడియా ద్వారా సీఎంకు సూచించిన ఎమ్మెల్సీ ● షాద్ నగర్‌లో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**అక్షర వేదం,షాద్ నగర్, ఆగస్టు 20:** బీద ప్రజలకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 60 వేలకు మించి ఇవ్వడం లేదని, తద్వారా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసుకున్న బీద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్నగర్ పట్టణ కేంద్రంలోని పరిగి రోడ్డులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ 50 నుంచి 60 శాతం వచ్చేలా చూశారని ఆయన గుర్తు చేశారు. సహాయనిధికి బీద ప్రజలే ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటారని అలాంటివారికి ఆస్పత్రి ఖర్చుల్లో 50 శాతం అయినా అందజేసేలా చూడాలని మీడియా ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. అదే విధంగా ఒకటి రెండు ఆసుపత్రులలో మాత్రమే ఎల్ ఓ సి లు రావడం జరుగుతుందని, అన్ని ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి అందేలా చూడాలని ఆయన సూచించారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల చాలా చోట్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో సైతం గాయపడిన బాధితులకు ప్రభుత్వము అండగా నిలబడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను వెంటనే బాగు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **సహాయం పొందింది వీరే...** భూత్పూర్ మండల కరివేన గ్రామానికి చెందిన ఎం.చంద్రశేఖర్ రెడ్డి 2 లక్షలు, కడ్తాల్ మండల్ ఎక్కువైపల్లి గ్రామానికి చెందిన జోగు శ్రావణ్ 2 లక్షలు, దేవరగద్ర కు చెందిన ఏ.పుష్పలత కు 2 లక్షల 20 వేల LOC లు, షాద్ నగర్ కు చెందిన జైనాబి, శ్రీనివాస కాలనీకి చెందిన కే. అశోక్, పద్మావతి కాలనీ కి చెందిన వి.ధరణి దేవి, బూరుగు గడ్డ తండాకు చెందిన మూడవత్ మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన జి మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్ నగర్ గ్రామానికి చెందిన కావేటి మంగమ్మ లకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్ నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, దేవుని పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, బురుగు గడ్డ తాండ అధ్యక్షుడు రవీందర్ నాయక్, దేవునిపల్లి బిఆర్ఎస్ గ్రామ పఅధ్యక్షుడు యాదయ్య, నగరం శ్రీనివాస్ గౌడ్, జయంత్ రెడ్డి, గోవిందు, మల్లయ్య, సురేష్, మహేష్ , కుమ్మరి ప్రశాంత్, మంగలి శివ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొత్త శోభ

● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి



**అక్షర వేదం,షాద్ నగర్, ఆగస్టు 20:** జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొత్త శోభ సంతరించుకుందని అంగ రంగ వైభవంగా జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇది భక్తుల గొప్పతనం అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి బుధవారం హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో మహా కుంభ ప్రోక్షణ మరియు పవిత్రోత్సవాల్లో భాగంగా మహా పూర్ణావతి కార్యక్రమానికి హాజరైన అనతరం ఆలయ అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్,శ్రీనివాస్ యాదవ్, అందే మోహన్ ముదిరాజ్, బాబా అలీ, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీను నాయక్, సురేష్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, నర్సింలు వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం, శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, శేఖర్ జంగారి రవి,,మసూద్ ఖాన్,షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్, యాదిగిరిమన్నే రవి ముదిరాజ్, పట్టణ ప్రముఖులు అందే బాబయ్య, సాయిఈశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పలబట్ల బలరాజ్, కిశోర్, కానుగు రాం భూపాల్, అంతయ్య, దామోదర రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సంపాదించిన నిరుపేద గిరిజన యువకుడు నరేందర్

● మరిపెడ మండలం వెంకపాడు గ్రామంలో తొలి డాక్టరేట్



**అక్షర వేదం,మరిపెడ ఆగస్టు 20:** పేద గిరిజన కుటుంబంలో పుట్టి తల్లి తండ్రి చిన్నతనంలోనే కోల్పోయి గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో అన్నం తింటూ 6వ తరగతి నుండి పీహెచ్డీ వరకు గవర్నమెంట్ స్కూల్లో హాస్టల్లో చదువుకున్న నేను ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ లో గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడం చాలా చెప్పుకోదగిన విషయం అయినప్పటికీ పెళ్ళి చేసుకొని ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వెంకంపాడు గ్రామానికే తొలి విద్యావంతుడు మొదటి phd చేసిన వ్యక్తి కుటుంబాని మరియు ఊరికే మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించిన నరేందర్ కు జే జే లు కొట్టాల్సిందే తల్లి తండ్రి మొత్తం బడి హాస్టల్ అనుకొని పండగలకు అందరూ ఇంటికి వెళ్ళితే ఒంటరిగా హాస్టల్ కు పరిమితం అయ్యి 20సంవత్సరాల పోరాటమే ఈరోజు పలితం కావున గ్రామ ప్రజలు కొంతమందికి తెలవకుండా పండుగలు పెళ్ళిలు బంధువులు సంతోషాలు అన్నిటికి దూరమై సుదీర్ఘ పోరాట ఫలితమే బందువుల సపోటు లేకున్నా అమ్మ నాన్న కుటుంబ సభ్యుల సపోటు లేకున్నా కనీసం తను ఉన్నాడన్న విషయమే మరిచి బంధువులను అందరూ దూరం చేసినా బాధ పడకుంట పట్టు వదలక ఉడుంపట్టులాగ చదువే నా ప్రపంచం చదువే నా ప్రాణం గా కష్టపడ్డ ఫలితమే ఈరోజు గవర్నర్ చేతులగమీదుగా తీసుకునే అంత ఎదిగాడు పేదరికానికి చదువుకు సంబంధ లేదు మనిషి అనుకుంటే ఏదైనా సాధించ వచు అని రుజువు చేసిన వ్యక్తి నరేందర్ డబ్బు పెట్టి ప్రవేట్ లో చదవని సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఈరోజుల్లో దొరకడం చాలా కష్టం అందుకు నరేందర్ కు మనసు పూర్తిగా అభినందనలు తెలియజేసా

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్.



**అక్షర వేదం,మహబూబాబాద్ ఆగస్టు 20:** బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలోని కొరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పిహెచ్సి ఇనుగుర్తి పరిధి) మరియు ధనసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ( పి హెచ్ సి కేసముద్రం పరిధి) సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు , ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని,పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని,టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సాజిద్, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుక

● మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు చేశారు.




**అక్షర వేదం,మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని.ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ వల్లే భారతదేశం ఈ రోజుల్లో ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రతిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తు యువతలొ ఉందని తెలిసి యువతకు 18 సంవత్సరాలకే ఓటు కల్పించే విధానం తీసుకువచ్చి దేశంలో ఎన్నో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విదేశీ విధానంలో చురుకైన పాత్రను పోషించి ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీపడేలా చేశాడు.రాజీవ్ గాంధీ స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ మనదేశంలో ఉన్నటువంటి యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు సైతం అర్పించారని ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాందాస్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రామ్మూర్తిగౌడ్, (రామగుండాల మాజీ సర్పంచ్, బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు) పోలేబోయిన వెంకటేశ్వర్లు.(కోయగూడెం గ్రామ మాజీ సర్పంచ్) పూసం రమేష్- మణెమ్మ, తునికిపాటి నాగేందర్, బొల్లి వెంకటకృష్ణ, నద్దునూరి లింగయ్య, తొట్టి అశోక్, (రామగు ండాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు) దూదికట్ల మోహనరావు, చల్లా కృష్ణ, పార్షిక రాజు, హరీరామ్, షైక్ కరీం, యెలుగేటి సునీల్, షైక్ సైదుబాబు, గుర్రం సాయి రెడ్డి, షైక్ నిజం పాల్గొన్నారు.



# సీనియర్ ఫోటోగ్రాఫర్‌ను ఘనంగా సన్మానించిన రామగుండం మగువ

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 20:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎదులాపురం సుధీర్ బాబును బుధవారం రామగుండం మగువ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపిల్ కిడ్స్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తూ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా నిలిచారని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మగువ జెడ్ సి సునీత ఉపాధ్యాయునిలు అరుణ,ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.

# బిసి సమాజానికి సేవలందిస్తున్న చక్ర హరి రామరాజు.

### - బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..



**అక్షర వేదం,హైదరాబాద్:** 80 సంవత్సరాల వయసులో కూడా బీసీ సమాజం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సేవలందిస్తున్న చక్ర హరి రామరాజును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ చైర్మన్ బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు చక్ర హరి రామరాజు 80 వ జన్మదిన వేడుకలు సత్య టీవీ యాజమాన్యం నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి, ప్రభాకర్, విశ్వనాథం, రమేష్, షణ్ముఖ చారి, సత్యనారాయణ హాజరై చక్ర హరి రామరాజు దంపతులను ఘనంగా సత్కరించి అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ చారి, సోమ మల్లన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యూరియా కోసం రైతుల ధర్నా



**అక్షర వేదం,మహబూబాబాద్ ఆగస్టు 20:** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండల కేంద్రంలో, రైతులకు మద్దతుగా యూరియా బస్తాలు ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.వర్షాలను సైతం లెక్కచేయకుండా రోజుల తరబడి యూరియా కోసం క్యూలలో నిలబడి కష్టాలు పడుతున్న రైతులను పట్టించుకోకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపు లేకుండా యూరియాను సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది.గతంలో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రైతన్నలకు పదేళ్లుగా సరిపడా యూరియాను సరఫరా చేస్తే, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ యూరియాను ఇవ్వలేక రైతులను రోడ్లమీదకి తెచ్చింది అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అక్షర వేదం
ప్రతి అక్షరం ప్రజల పక్షం · తెలుగు దిన పత్రిక
గురువారం 21 ఆగస్టు 2025

# హరిహరవీరమల్లు ఓటీటీలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ– వెర్షన్‌లో తొలగించినట్లు– సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు– తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. –క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు– తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

# పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది




సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ– వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. –ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ– వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.



# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్



నందమూరి అభిమానులతో పాటు– సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు– చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు– ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ– ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు– చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

## అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.



# రౌడీ జనార్దన్ ప్లాన్ ఏంటి..?

విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. ఐతే ఈ సినిమా విషయంలో ఆడియన్స్ అంచనాలు తారుమారయ్యాయి. విజయ్ వరకు ఓకే కానీ సినిమాను గౌతం ఫుల్ సాటిస్ఫైడ్ గా తీయడంలో విఫలమయ్యాడు. ఐతే కింగ్ డమ్ తో కమర్షియల్ హిట్ కొట్టాలని చూసిన విజయ్ కి నిరాశ తప్పలేదు. సినిమా విషయంలో ఎక్కడ తప్పు జరిగింది అన్న విశ్లేషణలు చేస్తున్నారు. కింగ్ డమ్ కి సీక్వెల్ కూడా ఉందని హింట్ ఇచ్చారు. మరి రిజల్ట్ చూశాక సీక్వెల్ ని తీస్తారా లేదా అన్నది చూడాలి.

ఇక ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నెక్స్ట్ రౌడీ జనార్దన్ అనే సినిమా చేస్తున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్న రౌడీ జనార్దన్ సినిమా ఇప్పటికే సెట్స్ మీద ఉంది. ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో లవ్ కం యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తుంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో ఫస్ట్ టైం రాయలసీమ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో చేస్తున్న కారణంగానే ఆమధ్య కింగ్ డం ఈవెంట్ తిరిపతిలో జరిగితే చితూరు యాసలో మాట్లాడాడు విజయ్.

ఐతే కింగ్ డ మొదటి షోతో పాజిటివ్ టాక్ తో మొదలైనా చిన్నగా యావరేజ్ టాక్ తెచ్చుకుని ఫైనల్ గా ఫెయిల్యూర్ అటెంప్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదని టాక్. ఐతే ఈ టైంలో రౌడీ జనార్ధన్ మీదే తన హోప్స్ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఆల్రెడీ వరుస ఫ్లాపులతో దిల్ రాజు కూడా విజయ్ సినిమా మీదే గురి పెట్టుకుని ఉన్నాడు.విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ ఇటు నిర్మాతకు, అటు హీరోకి ఒక మంచి హిట్ ఇవ్వాలి. ఐతే రౌడీ జనార్ధన్ అప్డేట్స్ విషయంలో మేకర్స్ ఆచి తూచి అడుగులేస్తున్నారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్న క్లారిటీ లేదు. చెప్పడానికి అయితే 2026 సమ్మర్ కి తెచ్చే ప్లాన్ ఉందట. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్. విజయ్ ని మీడియాలో అంతా కూడా రౌడీ బోయ్ అనేస్తారు. అంతేకాదు విజయ్ దేవరకొండ కూడా తన ఫ్యాన్స్ ని రౌడీస్ అని పిలుస్తాడు. విజయ్ దేవరకొండ క్లాత్ బ్రాండ్ నేం కూడా రౌడీనే. సో ఇన్ని కలిసి వచ్చేలా టైటిల్ ఉంది కాబట్టి సినిమాకు ఇది కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు.విజయ్ దేవర కీర్తి సురేష్ చేసిన మహానటి సినిమాలో నటించాడు. కానీ కీర్తి సురేష్ తో సీన్స్ లేవు. ఐతే రౌడీ జనార్ధన్ లో ఈ ఇద్దరు కలిసి నటిస్తున్నారు. ఈ సినిమానే కాదు దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న ఎల్లమ్మ సినిమాలో కూడా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది.